# క్రైమ్ కౌంటర్

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు పత్రిక

సంపుటి :01 సంచిక :46 మంగళవారం 11-11-2025 పేజీలు:4 వెల:2/-



క్రైమ్ కౌంటర్ NEWS
ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం

రిపోర్టర్లు కావలెను

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్చార్జీలు
- నియోజక వర్గ ఇన్చార్జీలు


Contact No: 98497 07349




# ఈ సారి ఎలక్షన్స్ ఏపీతో పాటే తెలంగాణలో కూడా..

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాబోయే ఎన్నికల గురించి కీలక వ్యాఖ్యలు చేశారు. 2028లో కాకుండా 2029 జూన్‌లోనే ఎన్నికలు జరుగుతాయని.. 2034 జూన్ వరకు కాంగ్రెస్ పార్టీనే తెలంగాణలో అధికారంలో ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు. అలాగే.. చంద్రబాబు, వైఎస్ రాజశేఖర్ రెడ్డి వంటి గత సీఎంల అభివృద్ధి విధానాలను కొనసాగిస్తామని తెలిపారు. హైదరాబాద్‌ను నాలెడ్జ్ హబ్‌గా మార్చడంలో కాంగ్రెస్ పాత్ర ఉందని గుర్తు చేశారు. కేసీఆర్ తమ పాలనా కాలాన్ని తగ్గించి చూపడాన్ని వ్యంగ్యంగా విమర్శించారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర రాజకీయాలపై, ముఖ్యంగా రాబోయే ఎన్నికల భవిష్యత్తుపై సంచలన జోస్యం చెప్పారు. ఆదివారం హైదరాబాద్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'మీట్ ది ప్రెస్' కార్యక్రమంలో మాట్లాడుతూ.. జమిలీ ఎన్నికల ప్రస్తావనను తోసిపుచ్చారు. రేపు జమిలీ ఎన్నికలు వస్తాయన్నారు. తన మాటలను గమనించాలని కోరుతూ.. 2028లో కాకుండా 2029 జూన్ నెలలో సాధారణ ఎన్నికలు జరుగుతాయని చెప్పారు. అంటే ఏపీతో పాటే.. తెలంగాణలో కూడా సార్వత్రిక ఎన్నికలు ఒకేసారి జరగనున్నాయి. అక్కడితో ఆగకుండా.. 2029 నుంచి మళ్ళీ ఐదు సంవత్సరాలకు ఎన్నికలు జరుగుతాయి.. అంటే 2034 జూన్ వరకు తెలంగాణలో కాంగ్రెస్ పార్టీనే అధికారంలో ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలు గతంలో టీడీపీకి, కాంగ్రెస్‌కి, చంద్రశేఖర్ రావుకి చెరో 10 సంవత్సరాలు అధికారాన్ని ఇచ్చారని.. అదే విధంగా మళ్లీ పదేళ్లు మాకే అధికారాన్ని ఇస్తారని ఆయన నమ్మకం వ్యక్తం చేశారు. ఈ పదేళ్ల కాలంలో 100 సంవత్సరాలకు కావాల్సిన అభివృద్ధిని, ప్రణాళికల్ని రచిస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. ఉమ్మడి రాష్ట్రంలో నాటి ముఖ్యమంత్రులు చంద్రబాబు, వైఎస్ రాజశేఖర్ రెడ్డి అవలంభించిన విధానాలను తమ ప్రభుత్వం కొనసాగిస్తుందని తెలిపారు. ఐటీ, ఫార్మా రంగాలకు వారి హయాంలో విశేష ప్రాధాన్యం లభించిందని గుర్తుచేశారు. ఐటీ రంగానికి నేదురుమల్లి జనార్దన్ రెడ్డి వేసిన పునాది నేటి హైదరాబాద్ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించిందని చెప్పారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో వచ్చిన శంషాబాద్ ఎయిర్‌పోర్టు, ఔటర్ రింగ్ రోడ్డు వంటి మౌలిక వసతులు నగరానికి జీవనాడిలా మారాయని వివరించారు. కాంగ్రెస్ ముఖ్యమంత్రులు తీసుకున్న ముందస్తు నిర్ణయాల కారణంగానే హైదరాబాద్ నగరం 'నాలెడ్జ్ సిటీ'గా మారిందని రేవంత్ రెడ్డి అన్నారు. 2004-2014 మధ్య అటు కేంద్రంలో, ఇటు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు ఉండడం వల్ల దేశానికి వచ్చిన కేంద్ర సంస్థల్లో 70 శాతం హైదరాబాద్‌కే వచ్చాయని తెలిపారు. నేడు జీసీసీలు, డేటా సెంటర్లకు హైదరాబాద్ హబ్‌గా ఎదగడానికి ఆ నాటి కాంగ్రెస్ నిర్ణయాలే కారణమని స్పష్టం చేశారు. మాజీ సీఎం కేసీఆర్ సీఎం రేవంత్ రెడ్డి పాలనా కాలాన్ని 500 రోజులు అని అంటున్న విషయాన్ని ప్రస్తావిస్తూ వ్యంగ్యంగా మాట్లాడారు. 2025 డిసెంబర్ వస్తేనే రెండేళ్లు అవుతుందని.. ఆ లెక్కన సుమారు 1000 రోజుల పైనే తమ పాలన ఉంటుందని చెప్పారు. 'ఆయన లెక్కలు ఎలా వేస్తున్నారో, అమెరికా-ఇండియా కాలిక్యులేషన్స్ ఏమైనా వాడుతున్నారో, లేకపోతే మేలుకొని ఉన్నప్పుడే లెక్కలు పెట్టుకుంటున్నారో నాకు తెలియదు' అంటూ చమత్కరించారు. 2004 నుంచి 2014 వరకు జరిగిన అభివృద్ధిని ఆపకుండా.. దాని కొనసాగింపే.. 2024 నుంచి 2034 వరకు ఉంటుందని ఆయన చెప్పారు. ఈ మాటల ద్వారా తమ ప్రభుత్వం గత ప్రభుత్వాల మంచిని తీసుకుంటూ.. దూరదృష్టితో పాలన అందిస్తుందని ప్రజలకు సందేశం ఇచ్చారు.

## మూగబోయిన తెలం'గానం'



అందె శ్రీ మరణం పట్ల ధనుంజయ నాయుడు సంతాపం

క్రైమ్ కౌంటర్ న్యూస్ పాలకవీడు నవంబర్ 10 :- సూర్యాపేట జిల్లా పాలకీడు మండల కేంద్రంలో ప్రముఖ కవి అందె శ్రీ మరణం పట్ల ఆయన విడుదల చేసిన తన సంతాప సందేశంలో ప్రముఖ కవి,రచయిత అందే శ్రీ ఆకస్మిక మరణం పట్ల బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనంజయ నాయుడు ప్రగాఢ సంతాపం తెలిపారు. వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేశారు. అందె శ్రీ తెలంగాణ ఉద్యమానికి తన పాటలతో ఉత్తేజాన్ని కలిగించారన్నారు. వారి రచించిన జయ జయహే తెలంగాణ గీతాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికార గీతంగా గుర్తించి, వారిని గౌరవించిందన్నారు. మాయమైపోతున్నడమ్మా మనసున్న మనిషి అని ప్రముఖ విప్లవ కవి వాగ్గేయకారుడు మాయమైపోయాడని చాలా బాధాకరమని ప్రత్యేక తెలంగాణ ఉద్యమానికి ఊపిరి అయ్యారని వామపక్ష పక్షపాతి ఇలా ఆకాల మరణం పొందడం బాధాకరమని అందె శ్రీ మృతి సాహితీ లోకానికి తీరని లోటన్నారు...!!

## డెక్కన్ సిమెంట్స్ లో గనుల భద్రతా వారోత్సవాలు





క్రైమ్ కౌంటర్ న్యూస్ పాలకవీడు నవంబర్ 10 :- సూర్యాపేట జిల్లా పాలకవీడు మండలం లోని భవానీపురం డెక్కన్ సిమెంట్స్ లో 40 వ గనుల భద్రతా వారోత్సవాలను ఇన్స్పెక్షన్ టీమ్ కన్వీనర్ శ్రీ కే.నాగ తులసి రెడ్డి, టీం మెంబర్లతో కలిసి 10.11.2025 (సోమవారం) న జెండాను ఆవిష్కరించి ప్రారంభించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 10 న ప్రారంభమైన ఈ వారోత్సవాలు 15 వ తారీఖు వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గనిలో పనిచేసే వారందరూ వ్యక్తిగత భద్రతా పరికరాలను ధరించి, భద్రతా పని విధానాన్ని పాటిస్తే ఎలాంటి ప్రమాదాలు జరగవని చెప్పారు. ప్రతి ఒక్కరూ క్రమశిక్షణ అలవరచుకోవాలన్నారు. ఈ సందర్బంగా గనిలో భద్రతా పరంగా జరిగిన అభివృద్ధి గురించి జీ.ఎం. శ్రీ కళ్యాణ చక్రవర్తి వివరించారు ఈ కార్యక్రమములో గని సిబ్బంది మరియు కార్మికులు పాల్గొన్నారు.

## రేపే జూబ్లీహిల్స్ పోలింగ్..




స్కూల్స్, కాలేజీలు, ఆఫీసులకు రెండు రోజులు సెలవులు..

రాష్ట్ర రాజకీయాల్లో ఉత్కంఠ రేపుతున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక పోలింగ్ సందర్భంగా, రేపు నియోజకవర్గ పరిధిలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కాలేజీలు సహా ఐటీ ఆఫీసులకు కూడా సెలవు ప్రకటించారు. కలెక్టర్ హరిచందన ఈ ఆదేశాలు జారీ చేశారు. ఎన్నికల సంఘం (ఈసీ) పోలింగ్‌కు సర్వం సిద్ధం చేసింది. ఈ హై-ప్రొఫైల్ పోరులో భద్రతకు పెద్దపీట వేస్తూ.. డ్రోన్ల ద్వారా పర్యవేక్షణ చేయనున్నారు. 2060 మంది ఎన్నికల సిబ్బంది, 2000 మంది పోలీసు సిబ్బంది మోహరించనున్నారు. ఓటర్లు స్వేచ్ఛగా ఓటు వేయడానికి, ఎలాంటి అవాంతరాలు లేకుండా ఎన్నికలు పూర్తి కావడానికి ఈ కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. ఓటర్ల సమస్యల కోసం 1950 హెల్ప్‌లైన్ అందుబాటులో ఉంటుంది. రాష్ట్ర రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారిన జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నిక పోలింగ్ కోసం సర్వం సిద్ధమైంది. ఈ హై-వోల్టేజ్ పోరు కారణంగా.. పోలింగ్ తేదీ నవంబర్ 11న, నవంబర్ 14 ఫలితాల వెల్లడి రోజున నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కాలేజీలకు సెలవు ప్రకటించడం జరిగింది. అంటే ఈ ఎన్నికల కారణంగా రెండు రోజులు సెలవులు వచ్చాయి. అయితే ఈ సెలవులు కేవలం విద్యా సంస్థలకే కాకుండా.. ఈ ప్రాంతంలో కొలువుదీరిన పెద్ద పెద్ద ఐటీ ఆఫీసులు సహా అన్ని కార్యాలయాలకూ సెలవు ఇస్తూ జిల్లా కలెక్టర్ హరిచందన ఆదేశాలు జారీ చేశారు. ఈ సెలవు ప్రకటన వెనుక ముఖ్య ఉద్దేశం ఒక్కటే.. ప్రతి ఒక్క ఓటరు తమ హక్కును వినియోగించుకోవాలి.. అదే సమయంలో ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా, ఎలాంటి అడ్డంకులు లేకుండా జరగాలి. ఈ సెలవు విద్యార్థులకు, ఉద్యోగులకు కాస్త ఉపశమనం కలిగించినా.. అసలు రాజకీయ వేడి మాత్రం ఈ ఉప ఎన్నిక చుట్టూ తిరుగుతోంది. జూబ్లీహిల్స్ సీటు అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య పరువు పోరాటంగా మారింది. ఇదొక కీలకమైన నియోజకవర్గం కావడంతో..

## తెలంగాణలో ఆ రైల్వే స్టేషన్‌కు మహర్దశ..



రూ.12.37 కోట్లతో అభివృద్ధి.. ఎవరూ ఊహించని విధంగా..

అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద హైదరాబాద్‌లోని ఉందానగర్ రైల్వే స్టేషన్ ఆధునికీకరణ పనులు వేగంగా జరుగుతున్నాయి. రూ. 12.37 కోట్ల వ్యయంతో చేపట్టిన ఈ ప్రాజెక్టులో ఇప్పటికే 79 శాతం పనులు పూర్తయ్యాయి. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఈ విషయాన్ని వెల్లడించారు. స్టేషన్ భవనం విస్తరణ, వెయిటింగ్ హాల్, పే అండ్ యూజ్ టాయిలెట్స్ వంటి నిర్మాణాలు పూర్తి చేశారు. ఈ స్టేషన్ హైదరాబాద్ విమానాశ్రయానికి దగ్గరగా ఉండటం వల్ల ప్రయాణికులకు ప్రపంచ స్థాయి సౌకర్యాలు అందుబాటులోకి రానున్నాయి. తెలంగాణ రాష్ట్రంలో రైల్వే మౌలిక సదుపాయాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని.. అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద చేపట్టిన పునరాభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వెల్లడించారు. ఈ పథకంలో భాగంగా.. ఆధునిక సౌకర్యాలతో రూపుదిద్దుకుంటున్న 40 తెలంగాణ రైల్వే స్టేషన్లలో ఉందానగర్ రైల్వే స్టేషన్ ఒకటి. ఉందానగర్ రైల్వే స్టేషన్ పునరాభివృద్ధికి మొత్తం రూ. 12.37 కోట్లు ఖర్చు చేస్తున్నారు. ఇప్పటివరకు 79 శాతం పనులు పూర్తయినట్లు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సోమవారం తన ట్వీట్‌లో పేర్కొన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో జరుగుతున్న ఈ పనుల ద్వారా ఉందానగర్ స్టేషన్‌లో ప్రపంచ స్థాయి సౌకర్యాలు అందుబాటులోకి రానున్నాయి. పునరాభివృద్ధి పనుల్లో భాగంగా స్టేషన్ భవనం విస్తరణ , మెరుగైన ప్రయాణికుల వెయిటింగ్ హాల్ , పే అండ్ యూజ్ టాయిలెట్స్ , సురక్షితమైన పార్కింగ్ షెడ్లు , ఎగ్జిట్ ఆర్చ్ నిర్మాణం ఇప్పటికే పూర్తయ్యాయి. ప్లాట్‌ఫామ్-01 వద్ద రిటైనింగ్ వాల్ నిర్మాణం కూడా ముగించారు. వెయిటింగ్ హాల్‌లో రూఫ్ స్లాబ్, ప్లాస్టర్ పనులు పూర్తి కాగా, స్టేషన్ భవనం విస్తరణలో విండోస్, గ్రానైట్, గ్రిల్ ఫిక్సింగ్ పనులు పూర్తి చేశారు. పార్కింగ్ షెడ్లకు సంబంధించిన ఫౌండేషన్ పనులు కూడా వేగంగా జరుగుతున్నాయి. ఉందానగర్ రైల్వే స్టేషన్‌కు వ్యూహాత్మక ప్రాముఖ్యత ఉంది. ఇది హైదరాబాద్-బెంగుళూరు జాతీయ రహదారిపై ఉంది. ముఖ్యంగా.. రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి కేవలం ఆరు కిలోమీటర్ల దూరంలో ఉండటం వల్ల.. విమానాశ్రయానికి వెళ్లే ప్రయాణికులకు ఇది కీలక రవాణా కేంద్రంగా మారనుంది. అమృత్ భారత్ స్టేషన్ పథకం ద్వారా కేవలం సౌకర్యాలు మెరుగుపడటమే కాకుండా.. ఉందానగర్ వంటి స్టేషన్లు ప్రాంతీయ అనుసంధానతను పెంచడానికి.. స్థానిక ఆర్థిక వ్యవస్థల వృద్ధికి దోహదపడతాయి. ఈ పునరాభివృద్ధి పనులు పూర్తయితే.. ఈ స్టేషన్ రైల్వే ప్రయాణికులకు మెరుగైన అనుభూతిని ఇవ్వడంతో పాటు.. తెలంగాణలో రైల్వే ఆధునికీకరణకు ఒక ఉదాహరణగా నిలుస్తుంది.

# రేపే జూబ్లీహిల్స్ పోలింగ్..




ఇక్కడ ఇద్దరికీ ఎంతో కీలకం. దీంతో.. పోలింగ్‌ను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఎన్నికల సంఘం (ఈసీ) కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసింది. యూసఫ్‌గూడలోని డీఆర్‌సీ కేంద్రం నుంచి ఈవీఎంలు, ఇతర ఎన్నికల సామాగ్రిని సిబ్బందికి కేటాయించి పోలింగ్ స్టేషన్లకు తరలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి ఆర్వీ కర్ణన్, రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఎన్నికల భద్రత విషయంలో ఈసారి ఈసీ తీసుకున్న నిర్ణయాలు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. సున్నిత ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఉంచడానికి ఏకంగా డ్రోన్లను రంగంలోకి దించారు. మొత్తం 139 ప్రాంతాలను డ్రోన్ల ద్వారా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. ప్రైవేటు వ్యక్తులు ఎవరూ డ్రోన్లు వాడటానికి వీలు లేదని కఠినంగా హెచ్చరించారు. దాదాపు 2060 మంది ఎన్నికల సిబ్బంది, మరో 2000 మంది పోలీసు బలగాలు ఈ ప్రక్రియలో పాలుపంచుకుంటున్నారు. అంతేకాకుండా.. పోలింగ్ బూత్‌ల వద్ద జరుగుతున్న పరిణామాలను ఎప్పటికప్పుడు తెలుసుకోవడానికి వెబ్ కాస్టింగ్ టెక్నాలజీని, అసాంఘిక కార్యకలాపాలను అడ్డుకోవడానికి ఫ్లయింగ్ స్క్వాడ్స్‌ను ఉపయోగిస్తున్నారు. ఓటర్లకు ఎలాంటి సమస్య వచ్చినా పరిష్కరించడానికి 1950 హెల్ప్‌లైన్ నంబర్‌ను అందుబాటులో ఉంచారు. మొత్తం మీద.. ఈ ఉప ఎన్నికలో విజయం ఎవరిని వరిస్తుందో అని రాష్ట్ర రాజకీయ నాయకులంతా టెన్షన్ పడుతూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# తెలంగాణ ప్రజలకు అలర్ట్..

- తెలంగాణ ప్రజలకు అలర్ట్
- వచ్చే 10 రోజులు తీవ్ర చలి
- ఆరెంజ్, ఎల్లో హెచ్చరికలు జారీ




వచ్చే 10 రోజులు జాగ్రత్త, హెచ్చరికలు జారీ

తెలంగాణలో చలి తీవ్రత గణనీయంగా పెరుగుతోంది. రాబోయే పది రోజుల్లో.. ముఖ్యంగా నవంబర్ 13-17 మధ్య ఉష్ణోగ్రతలు 10 డిగ్రీల సెల్సియస్ కంటే తక్కువకు పడిపోయే అవకాశం ఉందని వాతావరణశాఖ హెచ్చరికలు జారీ చేసింది. కొన్ని జిల్లాలకు ఆరెంజ్, ఎల్లో అలర్ట్‌లు జారీ చేశారు. మరోవైపు, బంగాళాఖాతంలో ఏర్పడే అల్పపీడనం తుపానుగా మారి ఆంధ్రప్రదేశ్ తీరాన్ని తాకే అవకాశం ఉంది. దీని ప్రభావం తెలంగాణపై కూడా స్వల్పంగా ఉండవచ్చు. తెలంగాణలో చలిపులి పంజా విసరడం మొదలుపెట్టింది. రాత్రి పూట కనిష్ఠ ఉష్ణోగ్రతలు రోజురోజుకూ గణనీయంగా పడిపోతున్నాయి. కేవలం మూడు, నాలుగు రోజుల వ్యవధిలోనే ఈ ఉష్ణోగ్రతలు 18-20 డిగ్రీ సెంటిగ్రేడ్ నుంచి 9-13 డిగ్రీ సెంటిగ్రేడ్‌కు చేరుకున్నాయి. అయితే, రాబోయే రోజుల్లో ఈ చలి తీవ్రత మరింత పెరగనుందని వాతావరణ శాఖ, తెలంగాణ ప్రణాళిక అభివృద్ధి సంఘం హెచ్చరించాయి. రాబోయే 10 రోజుల్లో (నవంబర్ 11-19) తీవ్ర చలి వాతావరణం ఉంటుందని తెలంగాణ ప్రణాళిక అభివృద్ధి సంఘం హెచ్చరించింది. నవంబర్ 11 నుంచి 19 తేదీల వరకు.. అంటే రాబోయే పది రోజుల్లో రాష్ట్రంలో చలి తీవ్రత అధికంగా ఉండనుంది. ముఖ్యంగా నవంబర్ 13 నుంచి 17 తేదీల మధ్య చలి తీవ్రత మరింత అధికంగా ఉంటుందని చెప్పారు. ఈ సమయంలో కొన్ని జిల్లాల్లో రాత్రిపూట కనిష్ఠ ఉష్ణోగ్రతలు సింగిల్ డిజిట్‌కు అంటే 10 డిగ్రీ సెల్సియస్ కంటే తక్కువకు పడిపోతాయన్నారు. రంగారెడ్డి, వికారాబాద్, నిజామాబాద్, జగిత్యాల, నిర్మల్, సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట, కామారెడ్డి, ఆదిలాబాద్, మంచిర్యాల, ఆసిఫాబాద్ జిల్లాల్లో 10 డిగ్రీ సెంటిగ్రేడ్ లోపు కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని చెప్పారు. ఈ మేరకు ఆసిఫాబాద్, భూపాలపల్లి, మంచిర్యాల జిల్లాకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు. ఈ జిల్లాల్లో రాత్రిపూట ఉష్ణోగ్రతలు 9-10 డిగ్రీల మధ్య నమోదవుతాయని అంచనా వేస్తున్నారు. నేటి నుంచి బుధవారం వరకు రాష్ట్రవ్యాప్తంగా కనిష్ఠ ఉష్ణోగ్రతలు 9-15 డిగ్రీల మధ్య నమోదవుతాయని అంచనా వేసి పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేశారు. ఇక గరిష్ఠ ఉష్ణోగ్రతలు కూడా 26 నుంచి 30 డిగ్రీల మధ్య నమోదవుతాయని అంచనా. శనివారం రాత్రి ఆదిలాబాద్ జిల్లా అర్లీలో 14.7 డిగ్రీ సెల్సియస్ కనిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. హైదరాబాద్ నగర శివారులోనూ టెంపరేచర్ 15 డిగ్రీలకు పడిపోయింది చలి తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు, ముఖ్యంగా వృద్ధులు మరియు పిల్లలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు. ఇక తెలంగాణలో చలి పెరుగుతుండగా.. తీర ప్రాంత ప్రజలను మరో తుపాను ముప్పు వెంటాడుతోంది. ఇస్రో వాతావరణ నిపుణుడు వెల్లడించిన అంచనా ప్రకారం.. పసిఫిక్ మహాసముద్రం నుంచి వచ్చే తేమ గాలుల ప్రభావంతో ఈ నెల 19 లేదా 20న ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉంది. ఇది పశ్చిమంగా పయనించే క్రమంలో బలపడి తుపానుగా మారి, ఉత్తర తమిళనాడు, దక్షిణ కోస్తాంధ్ర వైపు వచ్చే అవకాశం ఉందని చెప్పారు. దీని ప్రభావం ఏపీలోని దక్షిణ కోస్తాంధ్ర జిల్లాలపై ఉంటుందన్నారు. తెలంగాణలోని పలు ప్రాంతాల్లోనూ జల్లులు పడే ఛాన్స్ ఉన్నట్లు పేర్కొన్నారు.

# అద్దె పేరుతో దిగి..

- గోడకు కన్నం వేసి..
- ఇంత పక్కాగా ఎలా ప్లాన్
- చేశావురా సామీ..!

హైదరాబాద్ శివారులో దొంగల బీభత్సం సృష్టించారు. దుండిగల్ పరిధిలో పక్క దుకాణాన్ని అద్దెకు తీసుకుని.. గోడకు కన్నం వేసి 15 కిలోల వెండి ఆభరణాలను అపహరించారు. సీసీ కెమెరాల డీవీఆర్, హార్డ్‌డిస్క్‌లను కూడా ఎత్తుకెళ్లారు. వారం రోజుల పాటు రెక్కీ నిర్వహించి, పక్కా ప్రణాళికతో ఈ భారీ చోరీకి పాల్పడినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు ముమ్మరం చేశారు. హైదరాబాద్ శివారు ప్రాంతాల్లో దొంగల ముఠా మరోసారి రెచ్చిపోయింది. దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో అత్యంత పకడ్బందీగా ప్రణాళిక వేసి.. ఓ నగల దుకాణం గోడకు కన్నం వేసి ఏకంగా 15 కిలోల విలువైన వెండి ఆభరణాలు, సామగ్రిని ఆగంతకులు దోచుకెళ్లారు. అద్దె పేరుతో పక్క దుకాణంలో దిగి ఆ తర్వాత పకడ్బందీగా చేసిన భారీ చోరీ సంఘటన స్థానికంగా కలకలం సృష్టించింది. పోలీసులు, బాధితుల వివరాల ప్రకారం.. మోతుకూరి సోమేశ్వర్ అనే వ్యక్తి బౌరంపేట కీర్తిహోమ్స్‌లో నివాసం ఉంటున్నాడు. ఆయన తన ఇంటికి సమీపంలోని పెట్రోల్‌బంక్ ఎదురుగా ఉన్న షాపింగ్ కాంప్లెక్స్‌లో ఒక షట్టర్‌ను అద్దెకు తీసుకుని సోమేశ్వర జ్యువెలరీ పేరుతో దుకాణం నిర్వహిస్తున్నాడు. శుక్రవారం రాత్రి 8.45 గంటలకు సోమేశ్వర్ దుకాణాన్ని మూసివేసి ఇంటికి వెళ్లాడు. శనివారం ఉదయం ఆయన వద్ద పనిచేసే అరుణ్ కుమార్ షాపు తెరవడానికి రాగా.. లోపల దృశ్యం చూసి షాక్ అయ్యాడు. దుకాణం లోపలి గోడకు పెద్ద రంధ్రం చేసి ఉంది. అంతేకాకుండా, షోకేసులలో ఉంచిన సుమారు 15 కిలోల వెండి ఆభరణాలు, ఇతర వెండి వస్తువులు కనిపించకపోవడంతో వెంటనే యజమానికి సమాచారం అందించాడు. కాగా, దొంగలు ఈ చోరీని అత్యంత పకడ్బందీగా ప్లాన్ చేసినట్లు తెలుస్తోంది. వారి దుకాణానికి పక్కనే ఉన్న పూజా స్టోర్ షట్టర్‌ను వారం రోజుల క్రితమే మూసివేశారు. రెండు రోజుల ముందు.. ఒక అగంతకుడు వచ్చి ఆ పక్క షట్టర్‌ను అద్దెకు తీసుకుంటానని చెప్పి, యజమానికి అడ్వాన్స్‌గా రూ.10 వేలు కూడా ఇచ్చాడు. సరిగ్గా అదే పక్క దుకాణం నుంచి గోడకు కన్నం వేసి, దొంగలు తమ పని కానిచ్చారు. ఈ విధానం చూస్తుంటే.. దొంగల ముఠా ఆ ప్రాంతంలో కనీసం వారం రోజుల ముందే రెక్కీ నిర్వహించి, ఈ దొంగతనానికి పథకం రచించినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. దొంగలు ఎంత పకడ్బందీగా వ్యవహరించారంటే.. చోరీ అనంతరం దుకాణంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల డీవీఆర్, హార్డ్‌డిస్క్‌లను కూడా తమతో తీసుకెళ్లారు. దీంతో దొంగతనానికి సంబంధించిన ఎలాంటి ఫుటేజీ దొరకకుండా జాగ్రత్త పడ్డారు. ఘటన గురించి తెలుసుకున్న వెంటనే మేడ్చల్ ఏసీపీ శంకర్‌రెడ్డి, డీఐ బాల్‌రెడ్డి ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. క్లూస్ టీమ్‌ను, డాగ్ స్క్వాడ్‌ను రప్పించి సాక్ష్యాలను సేకరించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి ఆ పక్క షట్టర్‌ను అద్దెకు తీసుకున్న వ్యక్తి కోసం, దుండగుల కోసం దర్యాప్తు ముమ్మరం చేశారు.

# ఉద్యోగుల 'ఫ్యామిలీ' పెన్షన్ రూల్స్ మార్చిన కేంద్రం..




ప్రభుత్వ ఉద్యోగులకు బిగ్ అలర్ట్. ఫ్యామిలీ పెన్షన్ సంబంధించిన నిబంధనలను కేంద్రం సవరించింది. ఇకపై ఉద్యోగుల తల్లిదండ్రులు ఓ పని పూర్తి చేస్తేనే 75 శాతం పెన్షన్ అనేది అందుతుంది. లేదంటే ఇబ్బందులు పడాల్సి వస్తుంది. మరి ఫ్యామిలీ పెన్షన్ కొత్త రూల్స్‌లో ఎలాంటి మార్పులు వచ్చాయి ? పేరెంట్స్ ఏ స్టెప్ పూర్తి చేయాల్సి ఉంటుంది ? అనే వివరాలు ఇప్పుడే మనం తెలుసుకుందాం. ప్రభుత్వ ఉద్యోగుల ఫ్యామిలీ పెన్షన్‌కి సంబంధించి కేంద్ర ప్రభుత్వం కీలక సవరణలు చేసింది. ప్రభుత్వ ఉద్యోగులు మరణించిన సమయంలో వారి తల్లిదండ్రులకు పింఛను అందించే ఫ్యామిలీ పెన్షన్ నిబంధనలపై స్పష్టత ఇచ్చింది. ఇకపై అలాంటి తల్లిదండ్రులు ఇరువురూ ప్రతి సంవత్సరం తమ జీవన ప్రమాణ పత్రం (లైఫ్ సర్టిపికెట్) సమర్పించాల్సి ఉంటుంది. లైఫ్ సర్టిఫికెట్ సమర్పించి వారికే ఎలాంటి అవాంతరాలు లేకుండా పెచ్చిన ఫ్యామిలీ పెన్షన్ ప్యాకేజీ ప్రకారం పింఛను అందుతుందని ఈ మేరకు డిపార్ట్‌మెంట్ ఆఫ్ పెన్షన్ అండ్ పెన్షనర్స్ వెల్ఫేర్ ఆదేశాలు జారీ చేసింది. మరి ఈ ఆదేశాల్లోని కీలక విషయాలు తెలుసుకుందాం. పెన్షన్, పెన్షనర్ల సక్షేమ విభాగం ఆదేశాల ప్రకారం.. 'ప్రభుత్వ ఉద్యోగి బ్యాచిలర్‌గా లేదా వితంతువుగా మరణించినప్పుడు పిల్లలు లేకుంటే తల్లిదండ్రులకు డిపెండెంట్ పెన్షన్ మంజూరు అవుతుంది. ఆర్థిక పరిస్థితులతో సంబంధం లేకుండా మరణించిన ప్రభుత్వ ఉద్యోగి చివరిగా తీసుకున్న జీతంలో 75 శాతం చొప్పున తల్లిదండ్రులిద్దరికీ ఇస్తారు. అలాగే మరణించిన ప్రభుత్వ ఉద్యోగి చివరిగా తీసుకున్న జీతంలో 60 శాతం చొప్పున ఒంటరి తల్లిదండ్రులకు లేదా తల్లిదండ్రులలో ఒకరు మరణించినప్పుడు మిగిలిన రేటు ప్రకారం డిపెండెంట్ పెన్షన్ మంజూరు చేస్తారు.' అని డీఓపీపీడబ్ల్యూ తన ఆదేశాల్లో పేర్కొంది. అయితే, ఇప్పటి వరకు సీసీఎస్ పెన్షన్ రూల్స్‌లో ఫ్యామిలీ పెన్షన్ అందుకునేందుకు తల్లిదండ్రులు ఇద్దరూ లైఫ్ సర్టిఫికెట్ అందించాలనే నిబంధన లేదు. దీంతో తల్లిదండ్రుల్లో ఒకరు మరణించినా పెంచిన రేటు ప్రకారమే 75 శాతం చొప్పున పెన్షన్ అందించాల్సి వస్తోందని కేంద్రం గుర్తించింది. సింగిల్ పేరెంట్ అయితే 60 శాతం మాత్రమే పెన్షన్ ఇవ్వాల్సి ఉంటుంది. కానీ లైఫ్ సర్టిఫికెట్ ఇవ్వకపోవడంతో 75 శాతం అందుకుంటున్నారు. ఈ సమస్యను పరిష్కరించేందుకే తల్లిదండ్రులు ఇద్దరూ లైఫ్ సర్టిఫికెట్ ఇవ్వడాన్ని తప్పనిసరి చేస్తున్నట్లు డీఓపీపీడబ్ల్యూ పేర్కొంది. సీసీఎస్ ఈఓపీ పెన్షన్ రూల్స్ 2023 ప్రకారం మరణించిన ప్రభుత్వ ఉద్యోగికి భార్యా పిల్లలు లేనప్పుడు తల్లిదండ్రులకు ఫ్యామిలీ పెన్షన్ మంజూరు చేస్తారు. అయితే ఎంత పెన్షన్ అనేది తల్లిదండ్రులు ఇద్దరు ఉన్నారా, ఒకరే జీవించి ఉన్నారా? అనే అంశంపై ఆధారపడి ఉంటుంది. ఇద్దరూ జీవించి ఉంటే 75 శాతం పెన్షన్ వస్తుంది. ఒకరే ఉంటే 60 శాతం మాత్రమే లభిస్తుంది. ఇద్దరు ఉన్న సమయంలో తప్పనిసరిగా లైఫ్ సర్టిఫికెట్ ఇవ్వాల్సి ఉంటుంది. ఈ స్టెప్ మర్చిపోతే పెన్షన్ తగ్గిపోవడం లేదా ఆగిపోవడం వంటివి జరగవచ్చు

# దేశంలోనే ట్రాఫిక్ సిగ్నల్స్ లేని నగరం ఇదే..



మన దేశంలో మెజారిటీ నగరాలు ట్రాఫిక్ జామ్‌లతో అల్లాడిపోతున్నాయి. కానీ రాజస్థాన్‌లోని కోట నగరం మాత్రం ఒక వినూత్న రికార్డును సృష్టించింది. దేశంలోనే మొట్టమొదటి ట్రాఫిక్ లైట్ ఫ్రీ సిటీగా నిలిచింది. లక్షల మంది విద్యార్థులకు నిలయమైన కోటలో ఒక్క ట్రాఫిక్ సిగ్నల్ కూడా లేకపోవడం విశేషం. అర్బన్ ఇంప్రూవ్‌మెంట్ ట్రస్ట్ అమలు చేసిన స్మార్ట్ అర్బన్ డిజైన్ కారణంగా ఈ ట్రాఫిక్ లైట్లు లేని నగరంగా కోటకు సాధ్యమైంది. 24కు పైగా ఫ్లై ఓవర్లు, అండర్‌పాస్‌లు, ఇంటర్‌కనెక్టెడ్ రింగ్ రోడ్లను కోట నగరంలో నిర్మించారు. దీనివల్ల ట్రాఫిక్‌ను పూర్తిగా తొలగించి.. వాహనాలు నిరంతరం పరుగులు తీసేలా చూస్తుంది. దేశంలోని కీలక నగరాలైన ఢిల్లీ, ముంబై, బెంగళూరు, హైదరాబాద్, కోల్‌కతా సహా చాలా నగరాలు.. ట్రాఫిక్ ఊబిలో చిక్కుకున్నాయి. ఇలాంటి నగరాల్లో నివసించే ప్రజలు నిత్యం.. గంటల తరబడి ట్రాఫిక్‌లో చిక్కుకుని నరకయాతన అనుభవిస్తున్నారు. ఇక దేశంలోని పలు నగరాల్లో నెలకొంటున్న ట్రాఫిక్ సమస్యలను నెటిజన్లు.. సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తూ.. తీవ్ర అసంతృప్తిని వెళ్లగక్కుతున్నారు. మరోవైపు.. దేశంలోనే బెంగళూరు పరిస్థితి మరీ దారుణంగా ఉంటుంది. కిలోమీటర్ దూరం ప్రయాణించాలన్నా.. గంటల తరబడి ట్రాఫిక్ పద్మవ్యూహంలో చిక్కుకోవాల్సిన పరిస్థితి నెలకొంటోంది. ఈ క్రమంలోనే.. రాజస్థాన్‌లోని కోట నగరం.. భారతదేశంలోని పట్టణ ట్రాఫిక్ నిర్వహణకు ఒక కొత్త బెంచ్‌మార్క్‌ను సెట్ చేసింది. దేశంలోనే ట్రాఫిక్ లైట్లు లేని మొట్టమొదటి నగరంగా కోట రికార్డుల్లోకి ఎక్కింది. కోచింగ్ సిటీ ఆఫ్ ఇండియాగా పేరుగాంచిన కోట నగరంలో దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు.. రకరకాల పరీక్షల కోసం కోచింగ్ తీసుకుంటూ ఉంటారు. అన్ని రాష్ట్రాల నుంచి వచ్చిన స్టూడెంట్స్ కోటలో వివిధ కోచింగ్‌లు తీసుకోవడం వల్ల ఆ నగరానికి కోచింగ్ హబ్‌గా పేరు వచ్చింది. ఇక స్థానికులతోపాటు ఇతర రాష్ట్రాల వారు ఉన్నప్పటికీ.. కోట మాత్రం ఒక ప్రత్యేకతను సృష్టించింది. భారతదేశంలో మొట్టమొదటి ట్రాఫిక్ లైట్ ఫ్రీ సిటీగా అవతరించింది. కోట నగరంలో ఒక్కటంటే ఒక్కటి కూడా ట్రాఫిక్ సిగ్నల్ లేకుండా నిరంతరాయంగా వాహనాలు పరుగులు తీస్తుండటం విశేషం. కోటలోని అర్బన్ ఇంప్రూవ్‌మెంట్ ట్రస్ట్ అమలు చేసిన స్మార్ట్ అర్బన్ డిజైన్ కారణంగానే ఈ ట్రాఫిక్ లేని నగరం సాధ్యమైందని సంబంధిత వర్గాలు చెబుతున్నాయి. కోట నగరంలో ట్రాఫిక్ సమస్యను అధిగమించి.. పూర్తిగా ట్రాఫిక్ లైట్లను నగరంలో నుంచి తొలగించడానికి.. అక్కడ కీలకమైన మౌలిక సదుపాయాలను అర్బన్ ఇంప్రూవ్‌మెంట్ ట్రస్ట్ అభివృద్ధి చేసింది. కోట నగరంలోని కీలక జంక్షన్ల వద్ద రెండు డజన్లకు పైగా ఫ్లైఓవర్లను నిర్మించింది. ఇవే కాకుండా అండర్‌పాస్‌లను ఏర్పాటు చేశారు. దీనివల్ల ట్రాఫిక్ ఎక్కడా ఆగిపోకుండా.. వాహనాలు నిరంతరం కదిలేలా చూసుకున్నారు. మరోవైపు.. నగరంలో రద్దీగా ఉండే రూట్లలోకి వాహనాలు వెళ్లకుండే ఉండేందుకు వీలుగా.. ఇంటర్‌కనెక్టెడ్ రింగ్ రోడ్లను నిర్మించారు. ఈ రింగ్ రోడ్ల కారణంగా ట్రాఫిక్ రద్దీని సమర్థవంతంగా తగ్గించడానికి ఉపయోగపడింది. ఈ వినూత్న ట్రాఫిక్ వ్యవస్థ ద్వారా.. లక్షలాది మంది నగరవాసులు, నిత్యం రాకపోకలు సాగించే వేలాది మంది విద్యార్థులకు ఎలాంటి ఆలస్యం లేకుండా.. అనుకున్న సమయానికి గమ్యస్థానాలు చేరేలా భరోసా వచ్చేసింది.

# చాక్లెట్ లవర్స్‌కు గుడ్ న్యూస్..



చాక్లెట్ తింటూనే బరువు తగ్గండిలా..!

డైట్‌లో ఉన్నా, బరువు తగ్గాలనుకున్నా.. చాక్లెట్‌ను త్యాగం చేస్తూ ఉంటారు. చాక్లెట్ తింటే.. బరువు పెరిగిపోతామని భయంతో ఉంటారు. అయితే, అలాంటి వారికి.. డార్క్‌చాక్లెట్ ట్రీట్ అని చెప్పొచ్చు. డార్క్ చాక్లెట్ వెయిట్ లాస్‌జర్నీకి ఎలా సహాయపడుతుందో ఈ స్టోరీలో చూసేద్దాం. చాక్లెట్లు.. వీటిని చిన్న పిల్లల నుంచి పెద్ద వాళ్ల వరకు చాలా ఇష్టంగా తింటుంటారు. ఏ ఇవెంట్ అయినా.. ఇంకా స్పెషల్‌గా మారాలంటే.. చాక్లెట్‌కచ్చితంగా ఉండాలి. డార్క్, మిల్క్, వైట్‌చాక్లెట్స్.. అని చాక్లెట్స్‌లో చాలా రకాలు ఉంటాయి. అయితే, అన్ని చాక్లెట్లు ఆరోగ్యానికి అంత మంచిది కాదు.. కానీ, డార్క్ చాక్లెట్ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని నిపుణులు అంటున్నారు. చాక్లెట్‌లవర్స్.. డైట్‌లో ఉన్నా, బరువు తగ్గాలనుకున్నా.. చాక్లెట్‌ను త్యాగం చేస్తూ ఉంటారు. చాక్లెట్ తింటే.. బరువు పెరిగిపోతామని భయంతో ఉంటారు. అయితే, అలాంటి వారికి.. డార్క్‌చాక్లెట్ ట్రీట్ అని చెప్పొచ్చు. డార్క్ చాక్లెట్ వెయిట్ లాస్‌జర్నీకి ఎలా సహాయపడుతుందో ఈ స్టోరీలో చూసేద్దాం. డార్క్ చాక్లెట్ ఆకలిని తగ్గిస్తుంది.. ఎక్కువగా తినకుండా నియంత్రిస్తుంది. చాక్లెట్‌రుచి, దానిలోని కోకో కంటెంట్.. షుగర్‌క్రేవింగ్స్‌ను తగ్గిస్తాయి, తిండి అతిగా తినకుండా కంట్రోల్‌చేస్తుంది. డార్క్ చాక్లెట్ తింటే.. ఆకలిని ప్రేరేపించే హార్మోన్ గ్రెలిన్ స్థాయిలు తగ్గుతాయని అధ్యయనాలు చెబుతున్నాయి. డార్క్ చాక్లెట్‌రోజూ కొద్దిగా తీసుకుంటే.. మానసిక స్థితి మెరుగుపడుతుందని నిపుణులు అంటున్నారు. ఇది స్ట్రెస్‌లెవల్స్‌ను కూడా తగ్గిస్తుంది. డార్క్‌చాక్లెట్‌లోని ఫ్లేవనాయిడ్లు, థియోబ్రోమిన్ వంటి సమ్మేళనాలు.. ఎండార్ఫిన్లు, సెరోటోనిన్ వంటి హ్యాపీ హార్మోన్ల విడుదలను ప్రోత్సహిస్తుంది. మానసికంగా ఆరోగ్యంగా ఉంటే.. ఎమోషనల్ ఈటింగ్ తగ్గుతుంది. చాలామంది ఒత్తిడి ఎక్కువగా ఉన్నప్పుడు అతిగా తింటూ ఉంటారు. డార్క్ చాక్లెట్‌లో కెఫిన్, థియోబ్రోమిన్ వంటి స్టిమ్యులెంట్స్‌ఉంటాయి.. ఇవి మీ విశ్రాంతి జీవక్రియ రేటును కొద్దిగా పెంచుతాయి. జీవక్రియలో ఈ పెరుగుదల మీ శరీరం రోజంతా ఎక్కువ కేలరీలను బర్న్ చేసేలా చేస్తాయి. ఇది మీ వెయిట్‌లాస్‌జర్నీకి సహాయపడుతుంది. డార్క్ చాక్లెట్‌ను రోజూ కొద్దిగా తీసుకుంటే.. గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది. దీనిలోని యాంటీఆక్సిడెంట్ లక్షణాలు.. బీపీని కంట్రోల్‌లో ఉంచుతాయి, ఇన్ఫ్లమేషన్‌తగ్గిస్తాయి, కొలెస్ట్రాల్ స్థాయిలను కంట్రోల్‌లో ఉంచుతాయి. బరువు తగ్గడానికి అనుకూలమైన చురుకైన జీవనశైలిని నిర్వహించడానికి ఇది అవసరం. డార్క్ చాక్లెట్‌లో ఉండే ఫ్లేవనాయిడ్‌లు ఇన్సులిన్ సెన్సిటివిటీని పెంచుతాయి. మీ శరీరం గ్లూకోజ్‌ను కొవ్వుగా నిల్వ చేయడానికి బదులుగా శక్తి కోసం మరింత సమర్థవంతంగా ఉపయోగించుకోవడానికి వీలు కల్పిస్తుంది. మెరుగైన ఇన్సులిన్ పనితీరు రక్తంలో చక్కెర స్థాయిలను కంట్రోల్‌లో ఉంచుతుంది. ఇన్సులిన్ నిరోధకతతో కారణంగా బరువు పెరిగే అవకాశం ఉంటే.. దాన్ని నిరోధిస్తుంది. డార్క్ చాక్లెట్‌లో ప్రీబయోటిక్ ఫైబర్‌లు ఉంటాయి, ఇవి పేగు బాక్టీరియాను పోషిస్తాయి. ఆరోగ్యకరమైన పేగు మైక్రోబయోమ్ జీర్ణక్రియ, పోషకాల శోషణ, బరువును కంట్రోల్‌లో ఉంచుతాయి. క్వాలిటీ చాక్లెట్‌తీసుకోండి. కనీసం 70% కోకో కంటెంట్‌ఉన్న డార్క్‌చాక్లెట్‌ను ఎంచుకోండి. రోజుకు 28 గ్రాములు మాత్రమే తీసుకోండి. ఎక్కువగా తీసుకుంటే క్యాలరీ ఇన్‌టేక్‌పెరుగుతుంది. డార్క్‌చాక్లెట్‌ను నట్స్, పండ్లతో కలిపి తీసుకోండి.

# సినిమాల్లో 'పెళ్లి ఆపండి' అనే డైలాగ్..



రాజన్న సిరిసిల్ల జిల్లాలోని తంగళ్లపల్లి మండలంలో మైనర్ బాలిక వివాహాన్ని ఐసీడీఎస్, చైల్డ్ వెల్ఫేర్ అధికారులు అడ్డుకున్నారు. 14 ఏళ్ల బాలిక గౌతమికి, ఇనుకొండ సురేష్తో పెళ్లి జరగడానికి గంట ముందు, రహస్యంగా అందిన సమాచారం ఆధారంగా అధికారులు రంగంలోకి దిగారు. వారు ఫంక్షన్ హాల్‌కు తాళం వేసి.. వధువు వరుడి కుటుంబాలకు కౌన్సిలింగ్ ఇచ్చారు. బాల్య వివాహాల అనర్థాలను వివరించి.. బాలికకు 18 ఏళ్లు నిండాకే పెళ్లి చేస్తామని అంగీకార పత్రం తీసుకుని వివాహాన్ని రద్దు చేశారు. ఒకప్పుడు బాల్య వివాహాలు సర్వసాధారణంగా జరిగినా.. సామాజిక ఉద్యమాలు, ప్రభుత్వ కఠిన నిబంధనల కారణంగా ప్రస్తుతం అవి చాలా వరకు తగ్గిపోయాయి. అయినప్పటికీ.. అక్కడక్కడా బాల్య వివాహాల వార్తలు వినిపిస్తూనే ఉన్నాయి. ఈ క్రమంలో.. రాజన్న సిరిసిల్ల జిల్లాలో అధికారులు చర్య తీసుకుని.. పెళ్లికి సిద్ధమైన మైనర్ బాలిక వివాహాన్ని విజయవంతంగా నిలిపివేశారు. ఈ ఘటన రాజన్న సిరిసిల్ల జిల్లాలోని తంగళ్లపల్లి మండల కేంద్రం, ఇందిరానగర్ కాలనీలో సోమవారం చోటు చేసుకుంది. వేములవాడ ఆర్ అండ్ ఆర్ కాలనీకి చెందిన మేకల రమేష్, సమ్మవ్వల కూతురు గౌతమి (14 సం.)కి, తంగళ్లపల్లికి చెందిన ఇనుకొండ లక్ష్మణ్, రాజేశ్వరి దంపతుల కుమారుడు సురేష్ తో వివాహం నిశ్చయించారు. పెళ్లికి ఇంకొక గంట సమయం మాత్రమే ఉండగా.. పెళ్లికూతురు మైనర్ అంటూ చైల్డ్ వెల్ఫేర్ సెంటర్‌కు గుర్తు తెలియని వ్యక్తి నుంచి ఫోన్ కాల్ ద్వారా సమాచారం అందింది. ఫిర్యాదు అందిన వెంటనే ఐసీడీఎస్ (%Xజణూ%) చైల్డ్ వెల్ఫేర్ అధికారులు అప్రమత్తమయ్యారు. వివాహం జరుగుతున్న ఫంక్షన్ హాల్ వద్దకు ఐసీడీఎస్ సూపర్వైజర్లు రజిని, సౌజన్య, చైల్డ్ వెల్ఫేర్ కోఆర్డినేటర్ స్రవంతి చేరుకున్నారు. వివాహాన్ని తక్షణమే ఆపేయాలని చెప్పేశారు. అంతే కాకుండా.. ఫంక్షన్ హాల్‌కు తాళం వేశారు. అనంతరం.. వారు పెళ్లి కుమారుడి తల్లిదండ్రులు లక్ష్మణ్, రాజేశ్వరితో పాటు.. సురేష్, మైనర్ బాలిక తల్లిదండ్రులు రమేష్, సమ్మవ్వల బంధువులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలు, చట్టపరమైన చిక్కులు, బాలిక ఆరోగ్యం, భవిష్యత్తుపై దాని ప్రభావం గురించి వివరంగా వివరించారు. అధికారుల కౌన్సిలింగ్, చట్టపరమైన హెచ్చరికల తర్వాత ఇరుపక్షాలు తమ తప్పును తెలుసుకుని అంగీకరించారు. పెళ్లికూతురుకు 18 ఏళ్లు, పెళ్లి కుమారుడికి 21 ఏళ్లు నిండాకే వివాహం చేస్తామని వారి నుంచి లిఖితపూర్వకంగా అంగీకార పత్రం తీసుకున్నారు. దీంతో పెళ్లి రద్దు అయింది. బాల్య వివాహాలను పూర్తిగా నిర్మూలించేందుకు మండలంలో ప్రతి గ్రామానికి వెళ్లి అవగాహన కల్పిస్తామని, ప్రజల్లో చైతన్యం తీసుకువస్తామని అధికారులు తెలిపారు. బాల్య వివాహాలు అనేది కేవలం కుటుంబ సమస్య మాత్రమే కాదు.. సామాజిక సమస్య అని.. ప్రతి పౌరుడు ఈ విషయంలో బాధ్యతగా వ్యవహరించాలని అధికారులు కోరుతున్నారు.

# 'కలల సౌధం' పూర్తి కాకముందే కన్నుమూసిన అందెశ్రీ ..



తెలంగాణ రాష్ట్ర గీతం రచయిత, ప్రముఖ కవి అందెశ్రీ గుండెపోటుతో ఆకస్మికంగా కన్నుమూశారు. ఆయన నవంబర్ 10, 2025 న ఉదయం లాలాగూడలోని తన నివాసంలో కుప్పకూలిపోయారు. ప్రభుత్వం బహుకరించిన 348 గజాల స్థలంలో ఘట్‌కేసర్‌లో ఆయన ఎంతో ఆశగా నిర్మించుకుంటున్న %+%03 పెంట్ హౌస్ పూర్తి కాకముందే మరణించడం తీరని బాధాకరం. చనిపోయే ముందు రోజు సాయంత్రం వరకు కూడా ఆయన కొత్త ఇంటి పనులను పర్యవేక్షించారు. ఆయన మరణం సాహితీ లోకానికి తీరని లోటు. తెలంగాణ రాష్ట్ర గీతం 'జయ జయహే తెలంగాణ జననీ జయ కేతనం' రచయిత, ప్రముఖ కవి, రచయిత అందెశ్రీ ఆకస్మిక మరణం సాహితీ లోకాన్ని, రాజకీయ వర్గాలను తీవ్ర విషాదంలో ముంచెత్తింది. అన్నిటికంటే బాధాకరం ఏంటంటే... ఆయన ఎంతో ఇష్టంతో, ఆశగా నిర్మించుకుంటున్న తన 'కలల సౌధం' పూర్తి కాకముందే ఈ లోకాన్ని విడిచివెళ్లడం. కొన్ని రోజుల్లోనే ఆ కొత్త ఇంట్లోకి అడుగుపెట్టాలనుకున్న ఆయన కోరిక నెరవేరలేదు. అందెశ్రీ తన జీవిత చరమాంకంలో కొత్త ఇంటి నిర్మాణంపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆయన రాసిన 'జయ జయహే తెలంగాణ' గీతాన్ని రాష్ట్ర గీతంగా ప్రకటించిన సందర్భంగా.. ఆయనకు కోటి రూపాయల నజరానాతో పాటు, ఇంటి నిర్మాణానికి అవసరమైన 348 గజాల స్థలాన్ని కూడా బహుకరించింది. ఆయన మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్ మున్సిపాలిటీ ఎన్.ఎఫ్.సి. నగర్ లోని ఆ స్థలంలో %+%03 పెంట్ హౌస్ నిర్మిస్తున్నారు. ఈ నిర్మాణ పనులు దాదాపు పూర్తయ్యే దశకు చేరుకున్నాయి. అందెశ్రీకి ఆ ఇంటి నిర్మాణంపై ఎంత మమకారం ఉందంటే.. చనిపోయే ముందు రోజు 2025, నవంబర్ 09వ తేదీ సాయంత్రం వరకు ఆయన అక్కడే గడిపారు. తానే స్వయంగా దగ్గర ఉండి నిర్మాణ పనులను పర్యవేక్షించి వెళ్లినట్లు మేస్త్రీలు, కాంట్రాక్టర్లు , కుటుంబ సభ్యులు తెలిపారు. నవంబర్ 9వ తేదీ సాయంత్రం కొత్త ఇంటి పనులను పర్యవేక్షించిన అనంతరం.. ఆయన అయోధ్య రెడ్డి ఇంటి దగ్గర జరిగిన అయ్యప్ప పూజ కార్యక్రమానికి హాజరయ్యారు. ఆ తర్వాత హైదరాబాద్ లాలాగూడలోని తన ఇంటికి చేరుకున్నారు. నవంబర్ 10వ తేదీ ఉదయం అర్ధరాత్రి తర్వాత ఆయనకు తీవ్ర గుండెపోటు రావడంతో ఒక్కసారిగా కుప్పకూలిపోయారు. కుటుంబ సభ్యులు హుటాహుటిన ఆయనను గాంధీ ఆస్పత్రికి తరలించగా.. అప్పటికే ఆయన మృతి చెందినట్లు వైద్యులు ప్రకటించారు. వైద్యుల అంచనా ప్రకారం.. ఆయన ఐదు గంటల ముందే చనిపోయి ఉంటారని తెలిసింది. తెలంగాణ సమాజానికి, సాహిత్యానికి అందెశ్రీ మరణం తీరని లోటు. ఆయన రాసిన 'జయ జయహే తెలంగాణ' గీతం రాష్ట్ర ఉద్యమ సమయంలో కోట్లాది మందికి స్ఫూర్తినిచ్చింది. ఆయన మృతి పట్ల పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు సంతాపం తెలిపారు. ముఖ్యంగా.. తాను కట్టుకున్న ఇంటికి కూడా వెళ్లకముందే ఆయన తుదిశ్వాస విడవడంపై కుటుంబ సభ్యులు , అభిమానులు తీవ్ర విచారం వ్యక్తం చేస్తున్నారు.

# రైతులకు శుభవార్త చెప్పిన రేవంత్ సర్కార్..





రైతులు ఆరుగాలం కష్టించి పండించిన ధాన్యాన్ని సరియైన మద్దతు ధరకు విక్రయించుకునేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని పెద్దకొత్తపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దండు నరసింహ కోరారు. సోమవారం ఆయన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. రైతులతో మాట్లాడి.. వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులకు సూచించారు. హమాలీలు అధిక డబ్బులు వసూలు చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. తమ సమస్యలను అడిగి తెలుసుకున్నందుకు రైతులు సంతోషం వ్యక్తం చేశారు. భారతదేశంలో వ్యవసాయం ప్రధాన జీవనాధారం అయినప్పటికీ.. రైతుల కష్టాలు మాత్రం తీరడం లేదు. ఆరుగాలం కష్టించి పంట పండించిన తర్వాత కూడా, దాన్ని సరియైన ధరకు విక్రయించడానికి రైతులు ఎన్నో ఇబ్బందులు, సవాళ్లు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా.. సాగు వ్యయం పెరగడం , అకాల వర్షాలు, సరైన మద్దతు ధర లేకపోవడం వంటి సమస్యలు రైతులను ఆర్థికంగా కుంగదీస్తున్నాయి. విత్తనం వేసిన దగ్గర నుంచి పంట చేతికొచ్చే వరకు రైతులకు ప్రకృతి వైపరీత్యాల నుంచి పంటను కాపాడుకోవాల్సి ఉంటుంది. అధిక వర్షాలు, కరువు, తెగుళ్ల వంటివి పెట్టిన పెట్టుబడిని పాడు చేస్తుంటాయి. ఈ కష్టాలన్నీ తట్టుకుని పంట పండిస్తే.. దానిని సరైన ధరకు అమ్ముకోలేక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు . దీంతో అప్పుల భారం పెరిగి.. చాలా మంది రైతులు రుణ సంక్షోభంలో కూరుకుపోతున్నారు. రైతుల కష్టాన్ని కొంతైనా తగ్గించే లక్ష్యంతో, ప్రభుత్వాలు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నాయి. రైతులు పండించిన ధాన్యాన్ని అందుబాటులో విక్రయించుకునేందుకు, మద్దతు ధరకు అమ్ముకునేందుకు ఈ కేంద్రాలు వేదికగా నిలుస్తున్నాయి. నాగర్ కర్నూల్ జిల్లాకు చెందిన.. పెద్దకొత్తపల్లి మండల కేంద్రంలో కొత్తగా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఎట్టకేలకు కొనుగోలు కేంద్రం అందుబాటులోకి రావడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కేంద్రాన్ని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దండు నరసింహ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన కేంద్రం వద్ద ఉన్న రైతులను కలిసి, మొక్కజొన్న కొనుగోలు ప్రక్రియ గురించి, వారు ఎదుర్కొంటున్న సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. తూకంలో తేడాలు, హమాలీలు అధిక డబ్బులు వసూలు చేయడం, కొనుగోళ్లు ఆలస్యం కావడం వంటి అక్రమాలకు తావు లేకుండా చూడాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. అధికారులకు హెచ్చరిక: రైతులకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని మార్కెట్ కమిటీ అధికారులకు ఆయన సూచించారు. రైతుల నుంచి హమాలీలు అధిక డబ్బులు వసూలు చేస్తే కఠిన చర్యలు తప్పవని దండు నరసింహ హెచ్చరించారు. తమ సమస్యలు అడిగి తెలుసుకుని, కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించినందుకు రైతులు హర్షం వ్యక్తం చేశారు. పెద్దకొత్తపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దండు నరసింహకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో సీఈఓ సిరాజు, రాము, మార్కెట్ కమిటీకి చెందిన ప్రసాద్, మరియు పలువురు రైతులు పాల్గొన్నారు. ఈ కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని చైర్మన్ ఈ సందర్భంగా కోరారు.

# హమ్మయ్య ఇక నో టెన్షన్..



- ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి కొత్త ఊపు
- పట్టణ ప్రాంతాల్లో జీ౦1 సడలింపు
- లబ్ధిదారులకు భారీ ఊరట

ఇందిరమ్మ ఇళ్ల పథకంలో ఇండ్లు నిర్మించుకోవాలనుకుంటున్న పట్టణ లబ్ధిదారులకు శుభవార్త. స్థల పరిమితులు, నిబంధనల కారణంగా నిలిచిపోయిన నిర్మాణాలను వేగవంతం చేసేందుకు ప్రభుత్వం జీ౦1 నిర్మాణానికి అనుమతిని సడలించింది. చిన్న స్థలాల్లోనూ రెండు అంతస్తుల వరకు ఇళ్లు కట్టుకునే వెసులుబాటు కల్పించింది. ఈ నిర్ణయంతో సొంత ఇంటి కల నెరవేరనుందని పేదలు ఆశిస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పథకం కింద పట్టణ ప్రాంతాల లబ్ధిదారులకు ఎదురవుతున్న సవాళ్లను దృష్టిలో ఉంచుకుని తాజాగా కీలక నిర్ణయం తీసుకుంది. క్షేత్రస్థాయిలో నిర్మాణాలకు ఆశించిన పురోగతి లేకపోవడంతో ఇంటి నిర్మాణ నిబంధనలను సడలించింది. ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో ఇంటి స్థలం నిబంధనలకు అనుగుణంగా లేకపోవడం లేదా ఇరుకుగా ఉండటం వల్ల చాలా మంది లబ్ధిదారులు నిర్మాణం చేపట్టడానికి వెనుకడుగు వేస్తున్నారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు, ప్రభుత్వం తాజాగా పట్టణ ప్రాంతాల్లో లబ్ధిదారులకు జీ౦1 (గ్రౌండ్ ఫ్లోర్ ౦ మొదటి ఫ్లోర్) నిర్మాణానికి అనుమతి ఇస్తూ నిబంధనలను సడలించింది. ఇక నుంచి లబ్ధిదారుడి ఇంటి స్థలం చిన్నగా ఉన్నా లేదా నిబంధనల మేరకు లేకపోయినా వారు నిలువుగా రెండు అంతస్తుల వరకు ఇల్లు నిర్మించుకోవడానికి అనుమతి లభిస్తుంది. ఇప్పటికే మంజూరైన ఇళ్ల నిర్మాణాలలో పురోగతి లేకపోవడమే ఈ వెసులుబాటుకు కారణంఉదాహరణకు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని మంచిర్యాల నగరపాలకతో పాటు చెన్నూరు, లక్షెట్టిపేట, బెల్లంపల్లి వంటి మున్సిపాలిటీల్లో మొత్తం 2,369 మందికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యాయి. కానీ చెన్నూరులో కేవలం ఒకే ఒక్క ఇల్లు మాత్రమే పూర్తయింది. లక్షెట్టిపేటలో రెండు, మంచిర్యాలలో ఎనిమిది ఇళ్లు మాత్రమే స్లాబ్ స్థాయి వరకు చేరుకున్నాయి. మిగిలిన ఇళ్లలో దాదాపు 80 శాతం వరకు ఇప్పటికీ బేస్‌మెంట్ దశలోనే ఉన్నాయి. పట్టణ ప్రాంతాల్లో స్థలాల కొరత, బిల్డింగ్ కోడ్ నిబంధనలు కఠినంగా ఉండటం వల్ల నిర్మాణాలకు అనుమతులు ఆలస్యం కావడం ఈ జాప్యానికి ముఖ్య కారణాలు. కొత్తగా సడలించిన జీ౦1 నిబంధనల వల్ల బల్దియాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో భారీ పురోగతి లభించడానికి ఆస్కారం ఉందని అధికారులు అభిప్రాయపడుతున్నారు. ప్రభుత్వం జీ౦1 నిర్మాణాలకు అనుమతించిందనే వాం తెలుసుకున్న పట్టణ పేదలు తమ సొంతింటి కల నెరవేరుతుందన్న గంపెడాశతో ఉన్నారు. అయితే ఈ సడలింపు నేపథ్యంలో భవిష్యత్తు కార్యాచరణపై స్పష్టత రావాల్సి ఉంది. కొత్తగా దరఖాస్తులు స్వీకరించి, ఈ సడలించిన నిబంధనల ప్రకారం అర్హత కల్పిస్తుందా? లేక, గతంలో స్థల నిబంధనల కారణంగా తిరస్కరించబడిన పాత దరఖాస్తులకు తిరిగి అనుమతులు మంజూరు చేస్తుందా? అనే విషయంపై త్వరలో మార్గదర్శకాలను విడుదల చేయాల్సి ఉంది. ఈ నిబంధనల సడలింపు ప్రధాన నగరాల్లో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని వేగవంతం చేస్తుందని అధికారులు భావిస్తున్నారు


# రూ.3 లక్షల పెట్టుబడితో..



## రూ. 3 లక్షల పెట్టుబడికి కోటిన్నర లాభం
## మద్యం లైసెన్స్ లాటరీ మాటున 'నయా దందా'
## కోట్లు కుమ్మరించి లైసెన్సులు కొంటున్న బడా వ్యాపారులు

తెలంగాణలో మద్యం దుకాణాల లైసెన్సుల జారీలో లాటరీ ప్రక్రియ కొందరిని రాత్రికి రాత్రే కోటీశ్వరులను చేసింది. రూ. 3 లక్షల పెట్టుబడితో దరఖాస్తు చేసుకున్నవారు.. లైసెన్స్ రాగానే భారీ ధరలకు అమ్మేస్తున్నారు. అనుభవం లేనివారు, చిన్న సిండికేట్లు కూడా ఈ వ్యాపారంలో భారీగా లాభపడుతున్నారు. జీవితంలో పైకి రావాలన్నా.. బాగా సంపాదించాలన్నా.. వ్యాపారమే సరైన మార్గమని చెబుతుంటారు. అయితే ఏ వ్యాపారమైనా.. కొంచెం కొంచెంగా వృద్ధి చెందుతూ లాభాలు తెచ్చిపెడుతుంది. కానీ లిక్కర్ వ్యాపారం అలా కాదు. లక్కుండాలే కానీ రాత్రికి రాత్రే కోటీశ్వరులైపోవచ్చు. తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా మద్యం దుకాణాల లైసెన్సుల జారీ కోసం ఎక్సైజ్ శాఖ నిర్వహించిన లాటరీ ప్రక్రియ కొందరు అదృష్టవంతులను రాత్రికి రాత్రే కోటీశ్వరులను చేసింది. డిసెంబర్ 1 నుంచి కొత్త దుకాణాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో.. కేవలం రూ. 3 లక్షల నాన్-రిఫండబుల్ రుసుముతో దరఖాస్తు చేసుకున్న సాధారణ ప్రజలు, లైసెన్స్ రాగానే దానిని భారీ ధరలకు అమ్మేస్తున్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఒక సాధారణ గృహిణి రూ. 3 లక్షలతో దరఖాస్తు చేసుకోగా.. లాటరీలో ఆమెకు లైసెన్స్ దక్కింది. ఆ వెంటనే రంగంలోకి దిగిన ఓ బడా మద్యం వ్యాపారి.. ఆమెతో బేరం కుదుర్చుకుని ఏకంగా రూ. 1.5 కోట్లకు ఆ లైసెన్స్‌ను కొనుగోలు చేశాడు. పేరుకు లైసెన్స్ ఆమెదే అయినా.. వ్యాపారం మాత్రం ఆ బడా వ్యాపారిదే. రూ. 3 లక్షల పెట్టుబడితో ఆ గృహిణి ఒక్కసారిగా కోటీశ్వరురాలైంది. ఈ దందాలో అనుభవం లేని సాధారణ ప్రజలే కాక.. చిన్నపాటి సిండికేట్‌లు కూడా భారీగా లాభపడుతున్నాయి. మంచిర్యాల జిల్లాలో ఏడుగురు మిత్రులు 15 దుకాణాలకు దరఖాస్తు చేయగా.. 5 దుకాణాలు దక్కాయి. వాటిలో రెండింటిని రూ. 85 లక్షల చొప్పున.. మరో మూడింటిని రూ. 3 కోట్ల చొప్పున ఇతరులకు విక్రయించారు. నల్లగొండ జిల్లాలో ఒక కుటుంబం 5 దరఖాస్తులు చేయగా 2 దుకాణాలు దక్కాయి. వాటిని రూ. 2 కోట్లకు విక్రయించి, రూ. 15 లక్షల పెట్టుబడిపై రూ. 1.85 కోట్ల లాభం పొందారు. సాధారణంగా.. లాటరీ తగిలిన లైసెన్స్‌లను రూ. 80 లక్షల నుంచి రూ. 1.50 కోట్ల వరకు మరొకరికి అప్పగిస్తున్నారు. అసలు వ్యాపారులు ఇంత భారీ మొత్తాన్ని చెల్లిస్తున్నారంటే, రెండేళ్లలో అంతకు ఐదింతల లాభాన్ని కచ్చితంగా సంపాదించుకోవచ్చని వారు అంచనా వేస్తున్నారు. ప్రభుత్వం ఖజానాకు భారీ ఆదాయం సమకూర్చుకోవాలనే ఏకైక లక్ష్యంతో.. దరఖాస్తుదారులకు వ్యాపార అనుభవం ఉందా లేదా? సరుకు కొనే శక్తి ఉందా లేదా? అనే కనీస అర్హతలను కూడా పరిశీలించకుండా దరఖాస్తులు స్వీకరించి లాటరీ నిర్వహిస్తోంది. దీంతో, 'లాటరీ తగిలితే లైఫ్ సెట్' అవుతుందని ఆశించిన గృహిణులు, నిరుద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులు భారీ సంఖ్యలో దరఖాస్తు చేస్తున్నారు. లైసెన్సుదారు స్థానంలో మరొకరు వ్యాపారం చేయడం ఎక్సైజ్ నిబంధనలకు విరుద్ధం. ఈ విషయం తెలిసినప్పటికీ.. ఎక్సైజ్ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. అయితే, దురదృష్టవశాత్తు దుకాణంలో ఏదైనా దుర్ఘటన జరిగితే మాత్రం బాధ్యత వహించాల్సింది అధికారిక లైసెన్సుదారుడే అనేది ఇక్కడ గమనించాల్సిన ముఖ్య విషయం.

# హమ్మయ్య ఇక నో టెన్షన్..



బాలీవుడ్ లెజెండరీ నటుడు ధర్మేంద్ర ఆరోగ్యంపై వస్తున్న పుకార్లను ఆయన టీమ్ ఖండించింది. శ్వాస సంబంధిత సమస్యతో ఆసుపత్రిలో చేరినప్పటికీ, ఆయన ఆరోగ్యంగానే ఉన్నారని, వెంటిలేటర్‌పై చికిత్స పొందుతున్నారనే వార్తలు అవాస్తవమని స్పష్టం చేసింది. త్వరలో విడుదల కానున్న 'ఇక్కీస్' సినిమాలో ధర్మేంద్ర కీలక పాత్ర పోషిస్తున్నారు. బాలీవుడ్ లెజండరీ నటుడు ధర్మేంద్ర ఆరోగ్యంపై అనేక వార్తలు ప్రచారంలో ఉన్నాయి. ఆయన అనారోగ్యంగా ఉన్నారని, వెంటిలేటర్‌పై చికిత్స పొందుతున్నారని రూమర్స్ వైరల్ అవుతున్నాయి. ఈ వార్తలను ఆయన టీమ్ ఖండించింది. ధర్మేంద్ర ఆరోగ్యంగానే ఉన్నారని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అభిమానులకు విజ్ఞప్తి చేసింది. శ్వాస సంబంధిత సమస్యతో ధర్మేంద్ర అక్టోబరు 31న ముంబైలోని ఓ ఆస్పత్రికి వెళ్లారు. ఏమైందో ఏమో అని అభిమానులు కలవరపడ్డారు. ఇప్పుడు ఆయన మరోసారి హాస్పిటల్‌కు వెళ్లడంతో.. ఆరోగ్యం క్షీణించిందని పుకార్లు పుట్టుకొచ్చాయి. ఒకడుగు ముందుకేసి వెంటిలేటర్‌పై చికిత్స పొందుతున్నారంటూ కథనాలు ప్రచారంలోకి వచ్చాయి. ఈ నేపథ్యంలో అవన్నీ నిజం కాదని ధర్మేంద్ర టీమ్ పేర్కొంది. దీంతో అభిమానులు ఊపిరి పీల్చుకున్నారు. ధర్మేంద్ర ఆరు దశాబ్దాల పాటు సినీ అభిమానులను అలరించారు. హిందీ చిత్ర పరిశ్రమతో పాటుగా ఇండియన్ సినిమాకి విశేషమైన సేవలు అందించారు. 89 ఏళ్ల వయసులోనూ సినిమాల్లో నటిస్తూ ఎందరికో ఆదర్శంగా నిలుస్తున్నారు. డిసెంబరు 8న ఆయన 90వ వసంతంలోకి అడుగుపెట్టనున్నారు. ధర్మేంద్ర కీలక పాత్ర పోషించిన 'ఇక్కీస్' సినిమా డిసెంబరు 25న విడుదల కాబోతోంది. చిన్న వయసులోనే పరమవీర చక్ర పురస్కారాన్ని అందుకున్న సెకండ్ లెఫ్టినెంట్ అరుణ్ ఖేతర్ పాల్ జీవితం ఆధారంగా ఈ హిందీ చిత్రం రూపొందింది. ధర్మేంద్ర ఇందులో అరుణ్ ఖేతర్ పాల్ తండ్రి పాత్ర పోషిస్తున్నారు.

# 2 ఏళ్లలో 22 కేజీలు తగ్గిన టాలీవుడ్ హీరో



## ఈసారైనా సక్సెస్ దక్కుతుందా?

శర్వానంద్ తన కెరీర్ లో కొత్త లుక్ తో ప్రేక్షకులను ఆశ్చర్యపరుస్తున్నారు. 'బైకర్' సినిమా కోసం పూర్తిగా ట్రాన్స్ఫామ్ అయ్యారు. అయితే దీని వెనుక ఆయన కఠోర శ్రమ ఉంది. హార్డ్ వర్కౌట్స్ చేయడంతో పాటుగా కఠినమైన ఆహార నియమాలు పాటించారు. గతంలో జరిగిన ప్రమాదం కారణంగా బరువు పెరిగిన శర్వా.. రాబోయే సినిమాల్లో సన్నగా కనిపించబోతున్నారు. రెండేళ్ల క్రితం వరకూ 92 కేజీలు ఉన్న హీరో.. ఏకంగా 22 కేజీలు తగ్గారు. మరి సినిమా కోసం ఇంతగా కష్టపడుతున్న శర్వాకి ఈసారి ఎలాంటి విజయాలు దక్కుతాయో చూడాలి. టాలీవుడ్ హీరో శర్వానంద్ కెరీర్ ప్రారంభం నుంచీ తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపును తెచ్చిపెట్టే సినిమాలే చేస్తూ వచ్చారు. మొదట్లో సపోర్టింగ్ రోల్స్ తో మెప్పించిన శర్వా.. ఇప్పుడు హీరోగా వరుస సినిమాలు చేస్తున్నారు. అయితే గత కొన్నేళ్లుగా ఆయనకు ఆశించిన విజయం దక్కడం లేదు. తనకు కలిసొచ్చిన క్లాస్ మూవీస్ చేసినా, మాస్ ఇమేజ్ కోసం ట్రై చేసినా నిరాశే ఎదురైంది. అయితే ఈసారి ఎలాగైనా హిట్టు కొట్టాలని గట్టిగా ఫిక్స్ అయిన శర్వా.. తన అప్ కమింగ్ మూవీ కోసం తీవ్రంగా కష్టపడుతున్నారు. శర్వానంద్ ఎక్కువగా పక్కింటి అబ్బాయి తరహా క్లాస్ సినిమాలతో ఎక్కువగా పేరు తెచ్చుకున్నారు. అందుకే లుక్ పరంగా పెద్దగా వేరియేషన్ చూపించే అవకాశం రాలేదు. అయితే ఇప్పుడు శర్వా బైకర్ అనే స్పోర్ట్స్ డ్రామాలో నటిస్తున్నారు. దీని కోసం పూర్తిగా ట్రాన్స్ఫామ్ అయ్యారు. బైకర్ గా కనిపించడానికి హార్డ్ వర్కవుట్స్ చేసి తన లుక్ ని మార్చేశారు. మొన్నటి వరకూ కాస్త బొద్దుగా కనిపించిన శర్వానంద్.. ఇప్పుడు సన్నగా లీన్ లుక్ లో కనిపిస్తున్నారు. అయితే దీని వెనుక ఆయన రెండేళ్ల కష్టం ఉంది. శర్వానంద్ కొన్నేళ్ల క్రితం 96 అనే తమిళ రీమేక్ మూవీలో నటించిన సంగతి తెలిసిందే. ఆ సినిమా షూటింగ్ లో జరిగిన ప్రమాదం కారణంగా అతడి భుజానికి గాయం అయింది. దీంతో సర్జరీ చేయాల్సి వచ్చింది. కొన్ని నెలల పాటు విశ్రాంతి తీసుకోవడంతో, బరువు పెరిగిపోయి కాస్త లావుగా మారిపోయారు. ఆకలి ఎక్కువ వేయడం వల్ల ఆహారం కూడా తినడం కుడా దీనికి కారణమైంది. 'మంఎ-శేసముద్రం' వంటి కొన్ని సినిమాల్లో అదే లుక్ లో కనిపించారు. అయితే బరువు విషయంలో ఫ్రస్టేషన్ కి గురవుతున్న సమయంలోనే ఆయనకు 'బైకర్' మూవీలో నటించే అవకాశం వచ్చింది. బైకర్ సినిమాలో పాత్రకు తగ్గట్టుగా 18 ఏళ్ల కుర్రాడిగా కనిపించాల్సి ఉందట. ఆ లుక్ కోసం తప్పనిసరిగా బరువు తగ్గాల్సిందేనని ఫిక్స్ అయి శర్వానంద్ వర్కౌట్స్ ప్రారంభించారు. ప్రతి రోజూ తెల్లవారుజామున 4.30 గంటలకు రన్నింగ్ చేసి, ఆ వెంటనే జిమ్ కి వెళ్లేవాడట. ఇలా దాదాపు 8 నెలల పాటు నిర్విరామంగా కష్టపడ్డారు. ఇదంతా శర్వా ఇటీవల ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు. అదే సమయంలో కూతురు కూడా పుట్టడంతో, తండ్రిగా బాధ్యతలు పెరిగాయని.. ఫిట్ నెస్ అనేది సినిమాల కోసం మాత్రమే కాదు ఫ్యామిలీ కోసం కూడా అవసరమని తెలుసుకున్నానని చెప్పారు. శర్వానంద్ స్వతహాగా మంచి భోజన ప్రియుడు. అయితే బరువు తగ్గాలని నిర్ణయించుకున్న తర్వాత, దాన్నొక ఛాలెంజ్ గా తీసుకొని కఠినమైన ఆహార నియమాలు పాటించారు. అవసరమైన పోషకాలు ఉండే బ్యాలెన్స్ ఫుడ్ మాత్రమే తీసుకున్నారు. దీంతో 2 ఏళ్లలో 22 కేజీల వరకూ బరువు తగ్గారు. అంటే దాదాపు ప్రతి నెలకు ఒక కేజీ చెప్పున తగ్గుతూ వచ్చినట్లు శర్వా తెలిపారు. ఇటీవల తన లేటెస్ట్ లుక్ ఫోటోలను ఇన్స్టాగ్రామ్ లో షేర్ చేసి అందరికీ షాక్ ఇచ్చారు. అయితే దీని కోసం అతడు ఎంతగా కష్టపడ్డాడనేది ఇప్పుడు చెప్పారు. మరి ఇంతగా శ్రమించిన శర్వానంద్ కి రాబోయే 'బైకర్', 'నారీ నారీ నడుమ మురారి', 'భోగి' చిత్రాలతో ఎలాంటి విజయాలు దక్కుతాయో చూడాలి.


# యూట్యూబ్‌ను షేక్ చేస్తున్న మెగా సాంగ్స్..



## మీసాల పిల్ల రికార్డుని 2 రోజుల్లో మడతెట్టేసిన చికిరి చికిరి..

మెగా తండ్రీకొడుకులు చిరంజీవి, రామ్ చరణ్ నుంచి మూడు నెలల గ్యాప్ లో రెండు సినిమాలు రాబోతున్నాయి. 'మన శంకర వరప్రసాద్ గారు' మూవీ వచ్చే ఏడాది సంక్రాంతికి రిలీజ్ కానుంది. 'పెద్ది' మూవీ మార్చి నెలాఖరున థియేటర్లలోకి రానుంది. ఇప్పటి నుంచే రెండు సినిమాల ప్రమోషన్స్ జోరందుకున్నాయి. చిరు ఇప్పటికే 'మీసాల పిల్ల' పాటతో సోషల్ మీడియాలో ట్రెండ్ చేస్తుంటే, చెర్రీ ఇప్పుడు 'చికిరి చికిరి' పాటతో రికార్డులు సృష్టిస్తున్నారు. మెగా హీరోలకి గత కొన్నేళ్లుగా వరుస ఫ్లాప్స్ పడుతుండటంతో ఫ్యాన్స్ కాస్త ఢీలా పడ్డారు. అయితే 'ఓజీ' సినిమా వారికి నూతనోత్సాహం తీసుకొచ్చింది. ఇప్పటివరకూ రూ.100 కోట్ల షేర్ లేని పవర్ స్టార్ పవన్ కళ్యాణ్.. ఒకేసారి రూ.300 కోట్ల గ్రాసర్ ఇవ్వడంతో అందరూ ఖుషీ అవుతున్నారు. మెగా ఫ్యామిలీ టైమ్ మళ్లీ స్టార్ట్ అయిందని సంబరపడుతున్నారు. రాబోయే 'మన శంకర వరప్రసాద్ గారు', 'పెద్ది' సినిమాలు కూడా బ్లాక్ బస్టర్లు అవుతాయని ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే రెండు మెగా సినిమాల ప్రమోషన్స్ మొదలైన తరుణంలో, మెగా తండ్రీకొడుకులిద్దరూ తమ పాటలతో రికార్డుల మీద రికార్డులు సృష్టిస్తున్నారు. మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'మన శంకర వరప్రసాద్ గారు'. అనిల్ రావిపూడి డైరెక్ట్ చేస్తున్న ఈ సినిమాలో నయనతార హీరోయిన్ గా నటిస్తున్నారు. ప్రచారంలో భాగంగా ఇటీవల 'మీసాల పిల్ల' పాటని రిలీజ్ చేశారు. భీమ్స్ సిసిరీలియో కంపోజ్ చేసిన ఈ సాంగ్ చార్ట్ బస్టర్ హిట్టయింది. యూట్యూబ్ మ్యూజిక్ వీడియోలలో మూడు వారాల పాటు ట్రెండింగ్ లో ఉంది. ఇప్పటికి 50 మిలియన్లకు పైగా వ్యూస్ రాబట్టింది. సోషల్ మీడియాలో విపరీతంగా రీల్స్ వైరల్ అవుతున్నాయి. ఇదంతా చిరు సినిమాకి మంచి బజ్ క్రియేట్ చేసింది. మరోవైపు మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ ఇప్పుడు తన తండ్రికి గట్టి పోటీనిస్తున్నాడు. పోటీ ఇవ్వడమే కాదు, రెండు రోజుల్లోనే తన తండ్రి రికార్డుని బీట్ చేశాడు. బుచ్చిబాబు దర్శకత్వంలో చెర్రీ హీరోగా నటిస్తున్న 'పెద్ది' సినిమా నుంచి రీసెంట్ గా 'చికిరి చికిరి' అనే పాట వచ్చింది. ఏఆర్ రెహమాన్ కంపోజ్ చేసిన ఈ సాంగ్.. ఇన్స్టెంట్ చార్ట్ బస్టర్ గా నిలిచింది. ఇప్పుడు సోషల్ మీడియాలో ఎక్కడ చూసినా చికిరి చికిరి రీల్స్ కనిపిస్తున్నాయి. చిన్న పెద్ద అని తేడా లేకుండా అందరూ పెద్ది స్టెప్పులను అనుకరిస్తూ వీడియోలు చేస్తున్నారు. ఈ పాట ఒక్కసారిగా చరణ్ సినిమాపై అంచనాలను రెట్టింపు చేసిందని చెప్పాలి. 'చికిరి చికిరి' సాంగ్ 24 గంటల్లోనే 46 మిలియన్లకు పైగా వ్యూస్ రాబట్టి, ఇండియన్ సినిమాలో ఒక రోజులో అత్యధిక వ్యూస్ రాబట్టిన పాటగా చరిత్ర సృష్టించింది. 13 దేశాల్లో ట్రెండింగ్ అయింది. 35 గంటల్లో 50 మిలియన్లను క్రాస్ చేసింది. ఈ ఫీట్ అందుకోడానికి 'మీసాల పిల్ల' పాటకి మూడు వారాలు పడితే, 'చికిరి చికిరి' సాంగ్ రెండు రోజుల్లోనే యాభై మిలియన్లకు పైగా వ్యూస్ సాధించింది. అయితే ఇక్కడ 'పెద్ది' పాటను నాలుగు భాషల్లో రిలీజ్ చేశారు. అది కూడా ఒకేసారి వీడియో సాంగ్ వదిలారు. కానీ అక్కడ 'మన శంకర వరప్రసాద్ గారు' లిరికల్ వీడియో ఒక్క తెలుగులోనే విడుదలైంది. ఏదేమైనా ఇటు చిరంజీవి, అటు చరణ్ ఇద్దరూ తమ పాటలతో సోషల్ మీడియాను షేక్ చేస్తున్నారు. 'మీసాల పిల్ల' అంటూ నయనతారను చిరంజీవి ఆటపట్టిస్తుంటే.. 'చికిరి చికిరి' అంటూ జాన్వీ కపూర్ అందాలని రామ్ చరణ్ పొగిడేస్తున్నారు. ఒకేసారి రెండు మెగా సాంగ్స్ వైరల్ అవుతుండటంతో అభిమానుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. 'మన శంకర వరప్రసాద్ గారు' సినిమాని వచ్చే ఏడాది సంక్రాంతికి రిలీజ్ చేయనున్నారు. 'పెద్ది' మూవీని సమ్మర్ స్పెషల్ గా మార్చి నెలాఖరున ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు. రానున్న రోజుల్లో ఎలాంటి ప్రమోషనల్ కంటెంట్ ను వదులుతారో చూడాలి.

# భర్త మహాశయులకు రవితేజ విజ్ఞప్తి..




మాస్ మహారాజా రవితేజ 'మాస్ జాతర' ఫ్లాప్ తో నిరాశపరిచినా, వెంటనే తన తదుపరి చిత్రం పై దృష్టి సారించారు. కిశోర్ తిరుమల దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాలో ఆషికా రంగనాథ్, డింపుల్ హయాతి హీరోయిన్లుగా నటిస్తున్నారు. 2026 సంక్రాంతికి ఈ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని ప్లాన్ చేస్తున్నారు.ప్రమోషన్స్ లో భాగంగా టైటిల్ గ్లింప్స్, ఫస్ట్ లుక్ విడుదల చేయనున్నట్లు మేకర్స్ తాజాగా ప్రకటించారు. మాస్ మహారాజా రవితేజ ఇటీవలే 'మాస్ జాతర' సినిమాతో ప్రేక్షకుల ముందుకి వచ్చారు. ఎన్నో అంచనాలు పెట్టుకున్న ఈ చిత్రం, బాక్సాఫీస్ దగ్గర తీవ్ర నిరాశ పరిచింది. అభిమానులు కూడా బాగా డిజప్పాయింట్ అయ్యారు. కానీ రవితేజ మాత్రం ఈ సినిమా నుంచి వెంటనే బయటకు వచ్చారు. ఆ ఫ్లాప్ ఎఫెక్ట్ తనపై ఏమాత్రం ప్రభావం చూపించలేదని నిరూపిస్తూ, వెంటనే తన నెక్స్ట్ మూవీపై ఫోకస్ పెట్టారు. '%=ు% 76' సినిమాతో అలరించడానికి రెడీ అవుతున్నారు. తాజాగా ఈ చిత్రం నుంచి ఓ క్రేజీ అప్డేట్ వచ్చింది. రవితేజ హీరోగా కిశోర్ తిరుమల దర్శకత్వంలో '%=ు% 76' అనే వర్కింగ్ టైటిల్ తో ఓ చిత్రం రూపొందుతున్న సంగతి తెలిసిందే. ఇందులో ఆషికా రంగనాథ్, డింపుల్ హయాతి హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఎస్ఎల్వీ సినిమాస్ బ్యానర్ పై సుధాకర్ చెరుకూరి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సైలెంట్ గా షూటింగ్ జరుపుకున్న ఈ మూవీ ముగింపు దశలో ఉంది. ఇటీవలే రవితేజ - డింపుల్ లపై ఓ సాంగ్ షూట్ చేశారు. ఈ క్రమంలో ప్రమోషన్స్ స్టార్ట్ చేయాలని నిర్ణయించుకున్న మేకర్స్.. టైటిల్ గ్లింప్స్, ఫస్ట్ లుక్ రిలీజ్ చేయనున్నట్లు ప్రకటించారు. టిల్ %ు% ఫస్ట్ లుక్ ను రేపు (నవంబర్ 10) మధ్యాహ్నం 3.33 గంటలకు విడుదల చేయనున్నట్లు సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. అంతేకాదు 2026 సంక్రాంతికి రిలీజ్ చేయనున్నట్లు అఫీషియల్ గా పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఓ ఇంట్రెస్టింగ్ పోస్టర్ షేర్ చేసుకున్నారు. ఇందులో రవితేజ ఫేస్ చూపించకుండా, వెనక్కి తిరిగి ఓ బోర్డుకి అడ్డంగా నిలబడి ఉన్నారు. బోర్డుపై సినిమా టైటిల్ ఉండటాన్ని మనం గమనించవచ్చు. రవితేజ చిత్రానికి ముందుగా 'అనార్కలి' అనే టైటిల్ అనే ప్రచారంలోకి వచ్చింది. ఆ తర్వాత 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' అనే పేరు ఖరారు చేసినట్లుగా టాక్ వచ్చింది. ఇప్పుడు లేటెస్టుగా వదిలిన పోస్టర్ లో 'మహా', 'జ్ఞప్తి' అక్షరాలు కనిపిస్తున్నాయి. దీన్ని బట్టి 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' అనే టైటిల్ ఫిక్స్ చేసినట్లుగా అర్థమవుతోంది. ఇది రవితేజ మార్క్ యాక్షన్, కామెడీ మేళవింపుతో సాగే ఫ్యామిలీ ఎంటర్టైనర్ మూవీ అని అంటున్నారు. రేపు వచ్చే టైటిల్ గ్లింప్స్ తో ఈ సినిమాపై అందరికీ ఓ ఐడియా వచ్చే అవకాశం ఉంది. జీ స్టూడియోస్ సమర్పిస్తున్న ఈ చిత్రానికి భీమ్స్ సిసిరోలియో సంగీతం సమకూరుస్తున్నారు. ప్రధాన నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలు కూడా రేపే ప్రకటిస్తారు. అయితే సంక్రాంతికి ఇప్పటికే 'మన శంకర వరప్రసాద్ గారు', 'ది రాజాసాబ్', 'అనగనగా ఒక రాజు' వంటి మూడు సినిమాలు రిలీజ్ కానున్నాయి. రెండు డబ్బింగ్ చిత్రాలు విడుదలకు సిద్ధమవుతున్నాయి. రవితేజ కచ్చితంగా హిట్ కొట్టాల్సిన పరిస్థితుల్లో, పొంగల్ బరిలో దింపుతున్నారు. మరి ఈసారైనా మాస్ మహా రాజాకి విజయం వరిస్తుందో లేదో చూడాలి.

# 'రివాల్వర్ రీటా' రిలీజ్ డేట్ ఫిక్స్..



నేషనల్ అవార్డు విన్నింగ్ హీరోయిన్ కీర్తి సురేష్ నటించిన 'రివాల్వర్ రీటా' సినిమా ఎట్టకేలకు ప్రేక్షకుల ముందుకు రానుంది. ఎన్నో వాయిదాల తర్వాత తెలుగు, తమిళ భాషల్లో విడుదలకు సిద్ధమైంది. తాజాగా రిలీజ్ డేట్ ను అధికారికంగా ప్రకటించారు. అయితే అదే రోజున 'ఆంధ్రా కింగ్ తాలూకా' సినిమా కూడా విడుదల కానుండటంతో బాక్సాఫీస్ వద్ద ఆసక్తికరమైన పోటీ నెలకొంది. కీర్తి సురేష్ ఈ సినిమాతో ఎలాంటి విజయాన్ని అందుకుంటుందో చూడాలి. నేషనల్ అవార్డ్ విన్నింగ్ హీరోయిన్ కీర్తి సురేష్ టైటిల్ రోల్ లో నటిస్తున్న సినిమా 'రివాల్వర్ రీటా'. ఇందులో రాధిక శరత్ కుమార్, రెడిన్ కింగ్స్లీ కీలక పాత్రలు పోషిస్తున్నారు. జే.కే చంద్రు ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. చాలా రోజుల క్రితమే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ సినిమా.. వివిధ కారణాలతో వాయిదా పడుతూ వచ్చింది. ఎట్టకేలకు ఇప్పుడు ప్రేక్షకుల ముందుకు రావడానికి రెడీ అయింది. తాజాగా మూవీ రిలీజ్ డేట్ ను మేకర్స్ ప్రకటించారు. 'రివాల్వర్ రీటా' సినిమాని నవంబర్ 28న ప్రపంచ వ్యాప్తంగా తెలుగు, తమిళ భాషల్లో విడుదల చేయనున్నట్లు అధికారికంగా వెల్లడించారు. ఈ సందర్భంగా రిలీజ్ డేట్ అనౌన్స్ మెంట్ పోస్టర్ ఆవిష్కరించారు. ఇందులో కీర్తి సురేష్ చేతిలో గులాబీ పువ్వుతో నవ్వుతూ నిలబడగా, చుట్టూ ఉన్న రౌడీలతో ఆమెకు గన్స్ గురి పెట్టి భయపెట్టే ప్రయత్నం చేస్తున్నారు. ఈ పోస్టర్ అభిమానులను ఆకట్టుకుంటోంది. 'రివాల్వర్ రీటా' చిత్రాన్ని ప్యాషన్ స్టూడియోస్ %ు% ది రూట్ బ్యానర్స్ పై సుధన్ సుందరం (మహారాజ నిర్మాత), జగదీష్ పళనిస్వామి సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ మూవీ ఏపీ, తెలంగాణ థియేట్రికల్ హక్కులని హాస్య మూవీస్ ప్రొడ్యూసర్ రాజేష్ దండా ఫ్యాన్సీ రేటుకి దక్కించుకున్నారని ఏడాది క్రితం ప్రకటించారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో గ్రాండ్ గా రిలీజ్ చేయడానికి సన్నాహాలు చేస్తున్నారని చెప్పారు. కానీ ఆ తర్వాత సైలెంట్ అయ్యారు. చివరగా వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని 'రివాల్వర్ రీటా' మూవీని ఆగష్టు27న థియేటర్లలోకి తీసుకురానున్నట్లు అనౌన్స్ చేశారు.

## ఆ నలుగురు డైరెక్టర్స్ అడిగితే ఐటమ్ సాంగ్ చేయడానికి నేను రెడీ



పాన్ ఇండియా క్రేజీ హీరోయిన్ రష్మిక మందన నెగెటివ్ రోల్స్, స్పెషల్ సాంగ్స్ చేయడానికి సిద్ధంగా ఉన్నానని తెలిపింది. అయితే తన మనసులో ఉన్న నలుగురు దర్శకులు అడిగితేనే ప్రత్యేక గీతాల్లో నటిస్తానని షరతు విధించింది. 'ది గర్ల్ ఫ్రెండ్' మూవీ ప్రమోషన్స్ లో భాగంగా ఇటీవల ఓ షోలో ఈ ఆసక్తికర విషయాలు వెల్లడించింది. తన కెరీర్ లో వెరైటీ పాత్రలు చేయాలనే ఆసక్తిని వ్యక్తం చేసింది. టాలీవుడ్ స్టార్ హీరోయిన్ రష్మిక మందన పాన్ ఇండియా స్థాయిలో క్రేజీ హీరోయిన్ గా మారిపోయింది. వరుస విజయాలతో మోస్ట్ డిమాండబుల్ హీరోయిన్ గా రాణిస్తోంది. 2025లో ఇప్పటికే ఐదు సినిమాలతో ప్రేక్షకులను పలకరించిన ఈ బ్యూటీ.. నాలుగు హిట్లు అందుకుంది. సినిమా సినిమాకీ తన రేంజ్ పెంచుకుంటూ వెళ్తోన్న నేషనల్ క్రష్.. నెగెటివ్ రోల్స్ చేయడానికి కూడా రెడీ అంటోంది. అవసరమైతే స్పెషల్ సాంగ్స్ చేయడానికి తాను సిద్ధమే అని హింట్ ఇచ్చింది. ది గర్ల్ ఫ్రెండ్ మూవీ ప్రమోషన్స్ లో భాగంగా వరుసగా ఇంటర్వ్యూలు ఇస్తున్న రష్మిక మందన.. రీసెంట్ గా జగపతి బాబు హోస్ట్ చేస్తున్న జయమ్ము నిశ్చయమ్మురా షోలో సెలబ్రిటీ గెస్టుగా పాల్గొన్నారు. తన కెరీర్, వ్యక్తిగత విషయాలకు సంబంధించిన పలు ఆసక్తికరమైన సంగతులను పంచుకున్నారు. హీరో విజయ్ దేవరకొండతో పెళ్లి గురించి కూడా పరోక్షంగా స్పందించింది. ఈ సందర్భంగా ప్రత్యేక గీతాల్లో నటిస్తావా అని జగపతి బాబు అడగ్గా.. చేస్తానని బదులిచ్చింది. కాకపోతే అందుకు కొన్ని కండిషన్స్ చెప్పింది. నెగెటివ్ రోల్ ఇస్తే చేస్తావా? అని జగపతి బాబు ప్రశ్నించగా.. తడుముకోకుండా వెంటనే చేస్తానని రష్మిక సమాధానమిచ్చింది. వెరైటీ రోల్స్ చేయడం తనకు ఇష్టమని, ఇంట్రెస్టింగ్ గా అనిపిస్తే నెగెటివ్ క్యారెక్టర్స్ అయినా తనకు అభ్యంతరమేమీ లేదని చెప్పింది. తన మైండ్ లో నలుగురు దర్శకులు ఉన్నారని, వాళ్లు అడిగితే మాత్రమే స్పెషల్ సాంగ్స్ చేస్తానని తెలిపింది. ఆ నలుగురు తప్పితే ఎవరు అడిగినా ప్రత్యేక గీతాల్లో నటించనని చెప్పింది. అయితే ఆ నలుగురు దర్శకుల పేర్లు మాత్రం చెప్పనని అంటోంది. ఇండియన్ సినిమాలో స్టార్లుగా వెలుగొందుతున్న చాలామంది హీరోయిన్లు.. మరోవైపు స్పెషల్ సాంగ్స్ తో కూడా అలరిస్తున్నారు. నాలుగు నిమిషాల పాటకి రెమ్యునరేషన్ భారీగా వస్తుంది కాబట్టి, రెడీ అంటున్నారు. శ్రద్ధా కపూర్, తమన్నా భాటియా, కృతి సనన్, జాన్వీ కపూర్.. ఇలా చెప్పుకుంటూ పోతే ఈ లిస్ట్ చాలా పెద్దదే ఉంది. అయితే రష్మిక మందన మాత్రం ఐటమ్ సాంగ్స్ చేయడానికి తాను సిద్ధమే అంటోంది కానీ.. తన మనసులో ఉన్న ఆ నలుగురు దర్శకులు అడిగితే, వారి సినిమాల్లో మాత్రమే చేస్తానని చెబుతోంది. ఒక్కో సినిమాకి ప్రస్తుతం రష్మిక 5 - 6 కోట్ల రెమ్యునరేషన్ తీసుకుంటుందనే టాక్ ప్రచారంలో ఉంది. ఆమె ఊ అనాలే కానీ, స్పెషల్ సాంగ్స్ కి కూడా భారీగానే పారితోషికం ఇచ్చే ఫిలిం మేకర్స్ ఉన్నారు. రష్మిక చెబుతున్న ఆ డైరెక్టర్స్ ఎవరో తెలియదు కానీ, త్వరలోనే రష్మికతో స్పెషల్ సాంగ్స్ చేయిస్తారేమో చూడాలి.

Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006. Published by Katikala Vara Prasad. at Crime Counter Office, Opp Parivarthana school, Narasaraopate Road, Sattenapalle, AP. 522403. Editor. Katikala Vara Prasad.RNI APTEL/2015/62250. Ph:9849707349 email:kvp6858@gmail.com